:: “ సుందరకాండ పఠనం ” - శ్రీ అన్నమయ్య సంకీర్తన :: 08.11.2020 ::

01. పల్లవి : చిత్తజగురుడ ఓ శ్రీనరసింహ ।
బత్తి సేసేరు మునులు పరికించవయ్య ॥ ॥ చిత్తజ ॥

02. చరణం : సకల దేవతలును జయవెట్టుచున్నారు ।
చకితులై దానవులు సమసిరదె ।
అకలంకయగు లక్ష్మి అటు నీ తొడపై నెక్కె ।
ప్రకటమైన నీ కోపము మానవయ్య ॥ ॥ చిత్తజ ॥

03. చరణం : తుంబుర నారదాదులు దొరకొని పాడేరు ।
అంబుజాసనుండభయ మడిగీనదె ।
అంబర వీధినాడేరు అచ్చరలందరు గూడి ।
శంబర రిపు జనక శాంతము చూపవయ్యా ॥ ॥ చిత్తజ ॥

04. చరణం : హత్తి కొలిచేరదె యక్షులును గంధర్వులు ।
చిత్తగించు పొగడేరు సిద్ధ సాధ్యులు ।
సత్తుగ నీ దాసులము శరణు జొచ్చితిమిదె ।
ఇత్తల శ్రీ వేంకటేశ ఏలుకొనవయ్యా ॥ ॥ చిత్తజ ॥

\- - -